నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం మార్చి 13, 2024 www.navatelangana.com

జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డీనేటర్‌గా ఏర్పుల నాగరాజు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మహబూబ్నగర్ పట్టణానికి చెందిన ఏర్పుల నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డీనేటర్ నవీన్ పిట్టం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగరాజు గత కొన్నేళ్ల నుంచి కాంగ్రెస్' పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోకన్వీనర్ గా ఉన్న నాగారాజు కోఆర్డీనేటర్ గా నియమితులయ్యారు. నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, కోఆర్డినేటర్ నవీన్ పిట్టంతోపాటు డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డితోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న 'సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల వద్దకు చేరువేస్తామని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

విద్యుత్ జీరో బిల్లులు రావడంలేదని గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ- హన్వాడ

ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన ప్రజా పాలనలో గృహ జ్యోతి కింద దరఖాస్తు చేసుకున్న ప్రజలకు విద్యుత్ అధికారులు జీరో బిల్లులు ఇవ్వడంలేదని తహసీల్దార్ కార్యాలయం ముందు వివిధ గ్రామాల ప్రజలు ధర్నా నిర్వహించారు. అర్హులైన వారు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. మాకు జీరో బిల్లులు రావడంలేదని అన్నారు దీనిపై తహసీల్దార్ కిస్తా నాయక్ విద్యుత్ డీఈకి తగు చర్య నిమిత్తం పంపించారని తెలిపారు.



హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్
- కేవీపీఎస్ నాయకులు మాణిక్యం రాజు



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో ఉన్న హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ ,కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు మాణిక్యం రాజు హాజరై మాట్లాడారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు సరైన టాయిలెట్ లేక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి 6 లక్షల రూపాయలు నిధులు మంజూరైన నేటికీ విడుదల కాలేదనిన్నారు. వారం రోజుల్లో నిధులు విడుదల చేయకపోతే మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కిష్ట నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన స్పందించి పది రోజులలో హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, వెంకటేష్ ,బాలకృష్ణ ,శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

శాంతి భద్రతల కోసమే పోలీస్ ఫ్లాగ్ మార్చ్

- ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నదని ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు మంగళవారం రిజర్వ్ పోలీస్ సిబ్బందితో జిల్లా కేంద్రం లోని 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఏ.ఆర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎక్కడ విఘాతం కలిగినా ప్రజలలో భరోసా, ధైర్యం కల్పించడం లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామని చెప్పారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నదని చెప్పారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేసే పోలీసులకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కవాతు తెలంగాణ చౌరస్తా, బస్టాండ్, మల్లికార్జున ఎక్స్ రోడ్, న్యూటౌన్,గవర్నమెంట్ ఆస్పత్రి మీదుగా మెట్టుగడ్డ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ స్వామి, టూ టౌన్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

టాస్క్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్‌లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ పాటు డెవలప్మెంట్ హబ్బుగా తీర్చి దిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ దగ్గర గల టాస్క్ కార్యాలయంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్‌తో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాసరెడ్డి,మహబూబ్ నగర్ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు గురించి చర్చించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఐటిఐ ఒకేషనల్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో చదువు తున్న విద్యార్థులకు వేలాదిమంది యువతకుఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సరియైన కోర్సుల లో నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ లలో శిక్షణ ఇప్పించి వారి యొక్క స్కిల్స్ ను ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో రాబోవు రెండు మూడు వారాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభం చేయబోతున్నట్టు ఆయన తెలిపారు. అనతి కాలంలోనే ఈ సెంటర్‌ను మహబూబ్ నగర్ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీగా రూపాంతరం చేయడానికి కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్ పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ బిల్డింగ్ నిర్మాణానికి అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ద్వారా 20 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా మార్చేందుకు సహకరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారికి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం అనుమతి ఇచ్చిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు కు, టాస్క్ సీఈవో శ్రీకాంత్ కు సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

సామజిక న్యాయస్ఫూర్తికి పాతరేస్తున్న అధికార, విపక్ష పార్టీలు

నవతెలంగాణ- జడ్చర్ల



సామజిక న్యాయస్ఫూర్తి కి పాతరేస్తున్న అధికార, విపక్ష పార్టీలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల పట్ట ణం లో బీసీ సేన కార్యాలయంలో బీసీ సేన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు బీసీల అభ్యున్నతికి పాటుపడతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. విపక్ష పార్టీలతో పాటు పాలితులను పాలకులను చేయడమే మా ధ్యేయమని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పార్లమెంటు, స్థానిక సంస్థల శాసనసమండలి ఉప ఎన్నికలలో, బీసీలను విస్మరించి ఒకే సామాజిక వర్గానికి సీట్లు కేటాయించడం సామాజిక స్ఫూర్తిగా విరుద్ధమని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, కట్ట మురళి, మండల కార్యదర్శి సురభి రఘు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,ముదునూర్ వెంకటేష్, జగదీశ్వరా చారీ,నర్సిములు, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలు

- ఎండుతున్న పండ్ల తోటలు
- అలుముకున్న కరువు చాయలు
- పండ్లతోటల రైతులకు మిగిలింది అప్పులే
- దిగుబడిపై తీవ్ర ప్రభావం
- నీళ్లు లేక ఎండిన పంటలు
- ఎజెన్సీ ప్రాంతంలో మరీ దారుణం
- ఎండిపోయిన వరి, మిర్చి, వేరుశనగ

భూగర్భ జలాలు పడిపోతున్న కొద్దీ సాధారణ పంటలే కాదు పండ్ల తోటలకు సాగునీటి సమస్య తప్పదు. కాల్వలు ఆగిపోవడంతో ఉమ్మడి జిల్లాలో సాగు చేసిన వరి, మిర్చి, వేరుశనగ పూర్తిగా ఎండుదశకు చేరుకొంది. ఆహార, వాణిజ్య పంటలే కాదు పండ్లతోటలు సైతం నీటి సమస్యను ఎదురుకుంటున్నాయి. ముఖ్యంగా మామిడి, బత్తాయి తోటలు పూత కాత దశలో సరైన సమయంలో నీళ్లు వదల కుంటే... దిగుబడి పడిపోతుందని కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువ పండ్లతోటలను సాగుచేసేది కౌలు రైతులే. ఈ ఏడాది వాతా వరణంలో వచ్చిన మార్పులు, ఇప్పుడున్న పరిస్థితులు పరిశీలిస్తే... కరువు ఛాయలు అలుము కునే అవకా శాలున్నాయి. భూగర్భ జలాలు పడి పోవడంతో రైతులు నష్టాల బారిన పడు తన్నారని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 74 మండలాలకుగాను 30 మండలాల్లో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. ప్రతి ఏటా సుమారు రబీలో 7 లక్షల ఎకరాలను సాగు చేసేవారు. ఈసారి రిజర్వాయర్లు బోరు బావుల కింద కలిసి మొత్తం రెండు లక్షల ఎకరాలకు మించి సాగు కాలేదు. కల్వకుర్తి , నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టుల కింద 20శాతానికి మించి సాగు కాలేదు. జూరాల చివరి ఆయకట్టు అయిన పెంట్లవెల్లి, చిన్నంబావి వంటి మండలాల పరిధిలో లక్ష ఎకరాల వరి ఎండిపోయింది. మరో 20 వేల ఎకరాలలో మొక్క, మిర్చి, పెసర వంటి పంటలు చేతికి రాకుండా పోయాయి. పండ్ల తోటల సాగులోనూ.. రైతులు కష్టాలను ఎదురు కుంటున్నారు. 6నుండి 9 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉంటేనే పండ్లతోటలకు నీరు అందుతోంది. ఈసారి 15 మీటర్ల లోతుకు భూగర్భ జలాల పడిపోయాయి. భూగర్భ జలాల పడిపోవడంతో మామిడి,బత్తాయి,జామ, నిమ్మ, అరటి తోటలకు నీటి సమస్య ఏర్పడింది. కాల్వలు రిజర్వాయర్లు ఉంటే.. వీటికి నీటి సమస్య ఉండదు. పైన పారించడానికి నీరు లేదు భూగర్భ జలాలు ఇంకిపోయాయి. దీంతో మామిడి, జామ వంటి తోటలు ఎండుదశకు చెరుకున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 76వేల ఎకరాల మామిడి తోటల ఉన్నాయి. మరో 30 వేల ఎకరాలు ఇతర పంటలు సాగులో ఉన్నాయి. ఒక కొల్లాపూర్ నియోజకవర్గ పరిధి లోనే 26 వేల ఎకరాల మామిడితోటలు ఉన్నాయి. వనపర్తిలో 16 వేలు, నారాయణపేటలో 16 వేలు, నాగర్‌కర్నూల్‌లో 34 వేల ఎకరాల మామిడి తోటలు ఉన్నాయి. మరో 15 వేల ఎకరాలు గద్వాల జిల్లాలో మామిడితోటలు ఉన్నాయి. ఇటు ఆహార పంటలు ఆశించిన స్థాయిలో సాగులో లేక అటు పండ్లతోటలకు భూగర్భ జలాలు పడిపోవడంతో జిల్లాలో కరువు చాయలు అలుముకున్నాయి.



రైతులు ఆరుదడులపై దృష్టి పెట్టాలి

జిల్లాలో ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలి. వరి పంటలను లక్ష ఎకరాల వరకు సాగు చేశారు. ఇందులో 10 వేల ఎకరాలు ఎండిపోయే అవకాశాలు ఉన్నాయి. అందుకే వరిని సైతం ఆరుతడి మీద తడుపుతున్నారు. భూగర్భ జలాలు పడిపోతున్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలి. లేనిచో జిల్లాలో కరువు పరిస్థితులు వస్తాయి.

వెంకటేశ్వర్లు, డిఎఓ, మహబూబ్‌నగర్ జిల్లా

కమ్ముకుంటున్న కరువు ఛాయలు

జిల్లాలో కరువు ఛాయలు కమ్ముకుంటున్నాయి. ముఖ్యంగా గత ఖరీఫ్‌లోనూ... ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. మూడు నెలల పాటు వర్షాలు రావాల్సి ఉండగా కేవలం 45 రోజులకే వర్షాలు ఆగిపోయాయి. శ్రీశైలంకు సగం నీరు కూడా రాలేదు. జూరాలది అదే పరస్థితి నెలకొంది. ఎప్రిల్ వరకు కల్వకుర్తి ఎత్తిపోతల నుండి కాల్వలు రావల్సి ఉంది. ఈసారి డిసెంబరు చివరి నాటికే కాల్వలు ఆగిపోయాయి.ఇటు వరి, మిర్చి, వేరుశనగ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆహార పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కరువు ఛాయల నుండి ప్రభుత్వం ఆదుకోవాలని పలు పార్టీలు, రైతు సంఘాలు కోరుతున్నాయి. ముఖ్యంగా మామిడి సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టాలు రాకుండా కాపాడాలని కోరుతున్నారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



జిల్లాలో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆహార పంటలే కాదు పండ్లతోటలు సైతం నీరు లేక ఎండి పోతున్నాయి. తక్షణం తెలంగాణ ప్రభుత్వం వెంటనే సాగులో ఉన్న పండ్ల తోటలు, వరి, వేరుశనగ, మిర్చి పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

వర్థం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి,నాగర్‌కర్నూల్



సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా



నవ తెలంగాణ మహబూబ్ నగర్

అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం సీసీ కెమెరాలు బయోమెట్రిక్ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను దొంగలుగా చిత్రీకరిస్తూ, అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలనే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ,అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితోపాటు మే నెల అంతా టీచర్స్ కు హెల్పర్స్ కు సెలవులు ఇవ్వాలన్నారు. పనిచేయని సెల్ఫోన్లను తిరిగి వాపస్ తీసుకోవాలని కొత్త 5జి ట్యాబులు సరఫరా చేయాలన్నారు. గత ప్రభుత్వంలో 24 రోజుల సమ్మె సందర్భంగా జీతాలు చెల్లిస్తామని హామీని అమలు పరచాలని, అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాల పెంచాలన్నారు.ఆన్‌లైన్ సమస్యల వల్ల ఆగిపోయిన వారికి వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. సెంటర్ అద్దెలు, గ్యాస్ బిల్లులు, ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పిఆర్సి ఏరియార్స్ 2021 జులై అక్టోబర్ నవంబర్ 3 మాసాలవి వెంటనే చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడి టీచర్లను ఎల్పర్లకు గ్రాటిటీ చెల్లించాలని. రెండో పి.ఆర్.సి ప్రకారం ను అంగన్వాడి టీచర్స్ హెల్పర్లకు వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రెండో పీఆర్సీ ఫైనల్ చేసేటప్పుడు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు పేస్కేల్ ప్రకారం కనిష వేతనం నిర్ణయించాలని. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష ,ఆసరా పెన్షన్, 60 సంవత్సరాలు దాటిన వారికి విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని .మట్టి ఖర్చుల జీవో నెంబర్ 11 సవరించాలని అంగన్వాడీ హెల్పర్లకు కూడా టీచర్లతో సమానంగా 20 వేల రూపాయలు నిర్ణయించి అమలు పరచాలన్నారు. రాష్ట్రంలో ఐసిడిఎస్ లో ఉన్న ఆన్లైన్ యాప్ల అన్నింటిని రద్దు చేయాలని. ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని. 2017 నుండి టీఏడీఏ ఇంక్రిమెంటు ఇంచార్జ్ అలవెన్సులు బకాయిలు మొత్తం చెల్లించాలని. దీనికి సరిపడా బడ్జెట్ను వెంటనే రిలీజ్ చేయాలని. ఆరోగ్య లక్ష్మి మెను ఛార్జీలు పిల్లలకు ఒక రూపాయి 15 పైసల నుండి ఐదు రూపాయలకు పెంచాలని, గర్భిణీ బాలింతలకు రెండు 40 పైసల నుండి పది రూపాయలకు పెంచాలని ,డబుల్ సిలిండర్లు అన్ని కేంద్రాలకు ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలన్నారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సరోజ ఉపాధ్యక్షురాలు ప్రభావతి ,రాజ్యలక్ష్మి గౌస్య బేగం, పద్మ కవిత ,కమల తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకైనా సిద్ధమవుతామని కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దాలన్నిటిని అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అంగన్వాడీలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏవో శంకర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ డిడబ్ల్యుఓ తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని స్థానికంగా ఉండే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీలు ఇచ్చారు.



దళిత శివ స్వాములను దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- దళిత సంఘాలు డిమాండ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కోయిలకొండ మండలం అనంతపురం(కొత్తపల్లి) గ్రామంలో దళిత యువకులు శివ స్వాములను కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం కోయిలకొండ ఎమ్మార్వో ఆఫీస్ ముందు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఎమ్మార్వో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జేయంబివీ, కేవీపీఎస్ , ఎస్‌పిఏడబ్ల్యు, టీఎస్ డబ్ల్యుయూ, టీవీయూ నాయకులు రాష్ట్ర జిల్లా నాయకులు కంచి లక్ష్మణ్, ఎం కురుమయ్య, మట్ట గళ్ళ వెంకటయ్య, నాగన్న, ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం గ్రామంలో దళితుల శివమాలవేసి ఇరుముడి కట్టుకొని శివరాత్రికి శ్రీశైలం వెళ్లే సందర్భంగా శివ స్వాములు బంధువులందరూ గుడి దగ్గరికి వెళితే గ్రామానికి చెందిన ఆధిపత్య కులాల వాళ్ళు దళితులు గుడిలోకి రావడం వల్ల మా గ్రామంలో ఒక్కొక్కరు చనిపోతున్నారు. కావున మీరు గుడిలోకి రావద్దు. వస్తే మీరే గుడి పెత్తనం తీసుకోవాలి మేము రాము అని బెదిరించారు. కాకుండా గుడికి ఉన్న అప్పు రెండు లక్షలు ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేశారు ఆరోజు జరిగిన ఘటనను మార్చి 10వ తారీకు వాయిదా వేసి 10వ తేదీన దళితులను గ్రామపంచాయతీ కార్యాలయం పిలిపించి పంచాయతీ పెట్టి మీరు గుడిలోకి రావద్దని గుడికి తాళం వేశారు. పంచాయతీలు అందరి ముందు దళితులను అనేక రకాలుగా అవమానించి కులం పేరుతో దూషించిదాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలిసి ఈ రోజు కోయిలకొండ మండల ఎస్సై గ్రామానికి వెళ్లి దళితులను గుడిలోకి తీసుకెళ్లారు. ఎస్సై ముందరనే ఆధిపత్య కులాలకు చెందినవారు, దళితులను గుడిలోకి తీసుకెళ్తే గుడిలోకి రాము నిర్వహణ వాళ్లే చూసుకోవాలనే కరాకండిగా చెప్పారు. ఎస్సై ముందే ఇంత అహంకారంగా మాట్లాడిన వారు దళితులపై దాడి చేసే అవకాశముందన్నారు. కావున దళితులకు రక్షణ కల్పించాలన్నారు. కులం పేరుతో దూషించి దాడికి ప్రయత్నం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఎమ్మార్వో డీఎస్పీ ఆ గ్రామాన్ని సందర్శించాలని వారు కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాణిక్యం రాజు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి బండి నాగరాజు, రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, బాధితులు రాజు శివ , రాము తదితరులు పాల్గొన్నారు

గ్యాస్ కోసం వినియోగదారుల విలవిల

- బాలానగర్లో భారత్ కొరత
- బుక్ చేసిన 15 రోజులకు అందరిని వైనం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం కేంద్రం లో గత రెండు నెలల నుంచి గ్యాస్ కొరత ఉన్నట్లు వినియోగ దారులు తెలిపారు. గ్యాస్ బుక్ చేసి 15 రోజులు గడుస్తున్నప్పటికీ గ్యాస్ రాక పోవడంతో వినియోగ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగ దారులు తెలిపారు. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు అయిపోతుందో ఎవరికి తెలియని పరిస్థితిలో గ్యాస్ ఏజెన్సీస్ డీలర్లు చేతులెత్తేశారు. గతంలో ఒక వెయ్యి 50 రూపాయలు ఉన్నప్పుడు అంతంత మాత్రాన గ్యాస్ సరఫరా అయ్యేది నేడు మహిళల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 100 రూపాయలు తగ్గించడంతో గ్యాస్ కొరత విపరీతంగా ఏర్పడింది. గ్యాస్ ఏజెన్సీస్ సిబ్బంది అక్కడినుండి రావడం లేదు మేము ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నారు. ఎప్పుడు వస్తే అప్పుడు ఇస్తామని ఏజెన్సీ డీలర్లు చెప్పటంతో గత్యంతరం లేక వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇండియన్ గ్యాస్ .హెచ్‌పీగ్యాస్,భారత్ గ్యాస్ అనేక గ్యాస్ కంపెనీలు సభ్యులందరూ గ్యాస్ సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

15 రోజులైనా గ్యాస్ రాలేదు

గ్యాస్ బుక్ చేసినప్పటికీ 15 రోజులు అయినప్పటికీ గ్యాస్ రాకపోవడంతో కూడా మేము ఏమి చేయలేకపోతున్నామని చేతులెత్తేశారు. దీంతో గ్యాస్ వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గ్యాస్‌ను అందరికీ అందేటట్లు చూడాలని కోరారు.

గ్యాస్ వినియోగదారులు, బాలానగర్



గతంలో జర్నలిస్టు సంఘాలను నమ్మొద్దు

- వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి, ఉపాధ్యక్షుడు రవిశంకర్ గౌడ్

నవ తెలంగాణ- వనపర్తి

మోసకారి జర్నలిస్టు సంఘాల నాయకులను నమ్మి మరో సారి మోసపోవద్దని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలో ని యాదవ సంఘం భవనంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్ళ తర్వాత వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు కావడం సంతోషదాయకమన్నారు. వనపర్తి లో ఉన్న మూడు జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రెస్ క్లబ్ ను మరుగున పడేశారన్నారు. యూనియన్ల ముసుగులో బరితెగించి తోటి విలేకర్లకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారికి ప్లాట్లను ధారాదత్తం చేశారని ఆయన చెప్పారు. అవకాశవాద,అవినీతి పరులైన యూనియన్ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ నాయకులు వర్కింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ

నవతెలంగాణ - ఆత్మకూరు



కొంకలోనిపల్లిలో విద్యుత్ దీపాలు లేక అంధకారం అలముకుందని,పలు సమస్యలున్నా పట్టించుకోవటం లేదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్ అన్నారు. మంగళవారంకొంకలోనిపల్లి లో సమస్య లను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడారు. ఊళ్లో చీకటి వల్ల దొంగతనాలు జరిగే అవకాశముందన్నారు.దోమల బెడద ఎక్కువైందని, ఫాగింగ్ చేయాలన్నారు.మురుగు కాలువల లో బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం లేదన్నారు.తాగునీటి ఎద్దడి ఉందన్నారు. గ్రామ కార్యదర్శి పట్టించుకోవడంలేదన్నారు. పంచాయతీ స్పెషలాఫీసర్లు కలిసి సమస్యలు విన్నవించేందుకు ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లిన కలవడం లేదని, ఊరికి కూడా సరిగా రావటం లేదన్నారు.వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేదంటే గ్రామపంచాయతీ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు అంజి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ వరి ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన సి.యం.ఆర్ వరి ధాన్యం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో పౌర సరఫరాలశాఖ అధికారులు,సిబ్బందితో సి.యం.ఆర్ రైస్,గ్యాస్ సిలిండర్ల పంపిణీ,పెట్రోల్ బంక్‌లో నిర్వ హణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.వనపర్తి జిల్లా రైస్ మిల్లుల నుండి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన వరి ధాన్యం అప్పగించడంపై పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.రైస్ మిల్లులు ధాన్యం అప్పగింతపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యల పై నివేదిక కోరారు.జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా,సమస్యలపై నివేదిక ఇవ్వాల్సిందిగా కోరారు. జిల్లాలోని పెట్రోల్ బంక్‌లలో ఉన్న మౌలిక సదుపాయాలు ఇతరత్రా సమస్యలను పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

- కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ



వనపర్తి:డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీని ఆయన సందర్శించారు. కాలనీ మొత్తం తిరిగి సమస్యలను, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంచినీటి సమస్య, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, సీసీరోడ్లు, సెప్టిక్ ట్యాంక్ తదితర సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మంచినీటి సౌకర్యం లేక చాలామంది డబుల్ బెడ్రూం ఇండ్లలోకి రావడం లేదన్నారు.నీటిసమస్య, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమైతే లబ్ధిదారు లందరూ ఇక్కడ నివాసం ఉంటారని కాలనీవాసులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన ఆయన ఈ పనులు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ ను ఇక్కడికి తీసుకొచ్చి ఈ సమస్యలను వారి దృష్టికి తెస్తానన్నారు. చిన్నారెడ్డి వనపర్తికి వచ్చిన వెంటనే సమయం తీసుకుని కలెక్టర్ తో పాటు ఈ కాలనీని సందర్శిస్తామని చెప్పారు. చాలా సమస్యలు ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయని వారు వస్తేనే వెంటనే పరిష్కారం అవుతాయని చెప్పారు. దీంతోపాటు మిషన్ భగీరథ మంచినీటి సరఫరా చేసే విధానంపై కమిషనర్ తో మాట్లాడుతానని, ప్రస్తుతం 3 బోర్లు ఉన్నాయని, ఆ బోర్లకు మోటర్లు బిగించి నీటి సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారు.

ప్రతిపాదనలకే పరిమితం. .!

- నిర్మాణానికి నోచుకోని బీసీ బాలుర వసతి గృహం.



ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని పదో వార్డులో గల రాజవీదిలో బాలుర బీసీ వసతి గృహం గత ఆరు సంవ త్సరాల నుండి శిథిలా వస్థకు చేరడంతో ఖాళీ చేసి కిరాయి భవనంలో బాలుర వసతి గృహాన్ని కొనసాగిస్తున్నారు.అయితే ఇట్టి భవనం గత 30,40 ఏళ్ల నుండి ఎందరో ఆత్మకూరు పట్టణం తాలూకా కేంద్రం కావడంతో అదే విధంగా అనేక విద్యాసంస్థలు మొదటగా పట్టణంలో ప్రారంభం కావడంతో మండలం మరియు పరిసర మండలాల వివిధ గ్రామాల ఆత్మకూరు ,నర్వ, చిన్నచింతకుంట, మండలాల వివిధ గ్రామాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులు చదివి చదువుతోపాటు ఇట్టి వసతి గృహంలో ఉంటూ ఎంతోమంది ప్రస్తుతం ఉన్నత స్థాయికి ఎదిగారు. అలాంటి వసతి గృహం నేడు అనాథగా మారిపోయింది. ప్రస్తుతం పదివేల కిరాయి తీసుకొని ప్రవేటు భవనంలో నిర్వహిస్తున్నారు, ఇట్టి నూతన భవన నిమిత్తం ప్రతిపాదనలు 6 ఏళ్ల క్రితం నుంచి పంపిన ముందుకు నిర్మాణానికి ముందుకు సాగడం లేదన్నారు.సరైన వసతులతో కూడిన ఉద్యను అందిస్తే విద్యార్థులు పెరిగే అవకాశం ఉన్నది."ఇదివరకు ప్రతిపాదనలు నూతన భవనం నిమిత్తం ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.కానీ ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు రాలేదు " బి ఎం.డి. రఫీక్, వార్డెన్ ,బీసీ బాలుర వసతి గృహం సభ్యులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 19 వార్డులో వెంకట్ రాములు , 22వ వార్డులో సుక్కయ్య గౌడ్ గౌడ్ అనారోగ్యంతో మరణించారు సమాచారం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడిమేగారెడ్డి వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్‌తో వారి కుటుంబాలకు దహన సంస్కారం నిమిత్తం వారి కుటుంబాలకు ఐదు వేల , పంపారు. వారు మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు లక్ష్మీ రవి యాదవ్ గ్యారపు వెంకటేష్ బొంబాయి మన్యం సూరి శ్రీనివాసులు వెంకటేష్ సింగోటం నాయుడు తిరుపతయ్య పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మంగళవారం రోజు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలను పశు వైద్య జూనియర్ వెటర్నీ అధికారి సత్యం, శివాజీ వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్, పశు వైద్య అధికారి మధు, సిబ్బంది ఆశన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

20న వాహనాలకు వేలంపాట

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలలో భాగంగా పట్టుబడ్డ దొరికినటువంటి వాహనాలను ఈనెల 20న నాగవరం హెడ్ క్వార్టర్స్ నందు బహిరంగ వేలం వేయబడుతుందని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి తెలిపారు ఇప్పటి వరకు మా ఆధీనంలో 78 వాహనాలు ఉన్నాయన్నారు. వాటిలో రెండు నాలుగు చక్రాల వాహనాలు మూ డు మూడు చక్రాల వాహ నాలు 73 ద్విచక్ర వాహనాలు ఉన్నా యని వీటిని ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నాగవరం నందు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం శ్రీనివాస్ కుమార్ ను సంప్ర దించాలన్నారు. ఏడు రోజుల తర్వాత ఈనెల 20న చట్ట ప్రకారం గా బహిరంగ వేలం వేయబడుతుందని ఆమె తెలిపారు

కొత్త ఓటరు ఎప్పటికప్పుడు నమోదు ఫారాలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్





నవ తెలంగాణ: వనపర్తి

తుది ఓటరు జాబితా ప్రకటన తర్వాత వచ్చిన కొత్త ఓటరు నమోదు ఫారాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి వివరిస్తూ కొత్త ఓటర్ల ఫారాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. తుది ఓటరు జాబిత వెలువడిన తర్వాత 21 సంవత్సరాల పైబడిన వారు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుంటున్నారని ఈ విషయంలో చాలా జాగ్రత్తగా దరఖాస్తులు పరిశీలించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలని సూచించారు. వి. ఐ.పి. ఓటర్లను గుర్తించి ఓటరు జాబితాలో మార్కింగ్ చేయించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించనున్న ఉద్యోగులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ లు సక్రమంగా అందేవిధంగా వారి ఎపిక్ కార్డు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. షెడ్యూల్ వెలువడిన రోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను నియంత్రించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ఏప్రిల్, 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న యువత ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోడానికి అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అన్ని పోలింగ్ స్టేషన్లను స్వయంగా పరిశీలించి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేవిధంగా చర్యలు తీసుకొని నివేదికను ఇవ్వాల్సిందిగా తహశీల్దార్లు ఆదేశించారు. ఎక్కడైనా ఆగ్జిలరి పోలింగ్ స్టేషన్ల ఆవశ్యకత ఉన్నదా అనే విషయాలను తహశీల్దార్ లతో వివరాలు సేకరించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ పేర్లు ఉంటే పరిశీలన అనంతరం తొలగించాలని సూచించారు. కొత్త ఓటర్ల ఎపిక్ కార్డులను పోస్టు ద్వారా పంపేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గాంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు పాత పద్ధతిలోనే ప్రమోషన్స్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు ,జిల్లా అధ్యక్షులు శారద





నవతెలంగాణ - వనపర్తి

అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు ,జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కవిత అన్నారు. 12న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు 1000 మందితో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలని నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. సెల్ ఫోన్లు పనిచేయడం లేదు. పనిచేయని ఫోన్ల ద్వారా పనులు చేయించరాదన్నారు. పనిచేయని సెల్ ఫోన్లు మీకు అందజేస్తామని అన్‌లైన్ పని కోసం ఫైవ్ జి డేటా టెక్నాలజీ తో కొత్త ల్యాప్‌టాప్ లు ఇవ్వాలని అన్‌లైన్లో పనికి వేతనాలకు పెట్టే షరతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడి, మే నెల అంతా టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. 24 రోజుల సమ్మె కాలం వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రతి నెల ఒకటో తేదీన టీచర్స్ కు హెల్పర్స్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని కోరారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సహాయ కార్యదర్శి ఆర్. ఎన్. రమేష్, సూర్యవంశం రాము మాట్లాడుతూ పీఆర్సీ ఏరియాస్ 2021 జులై అక్టోబర్ నవంబర్ మూడు నెలల వెంటనే చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లకు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. పిఎఫ్. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఒకి వేరువేరుగా వినతి పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, నాయకులు మద్దిలేటి పాటలు పాడి ఉత్సాహపరిచారు. జిల్లా కోశాధికారి రాధా, యూనియన్ వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి కార్యదర్శి సుమతి యూనియన్ నాయకులు నాగేంద్రమ్మ, సంధ్యారాణి, వెంకటేశ్వరమ్మ కవిత ,గోవిందమ్మ, సుగుణ బాయి, శారద, రామచంద్రమ్మ, అరుణ, విజయ తదితరులు మూడు ప్రాజెక్టుల నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ : వనపర్తి

వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో వృధాగా పడి ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలోమంగళవారం ఎమ్మెల్యే మెఘా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత సర్కారులో జరిగిన పరిణామాలను ఎమ్మెల్యేకు సంఘం నాయకులు వివరించారు. గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడీఆర్ నగర్ లోని ఏనుగులబొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతలా వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు వాల్మీకులు వినతి పత్రం ఇచ్చామన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తరుణంలో వాల్మీకుల ఓట్ల కోసం మళ్లీ మహర్షి విగ్రహం గుర్తుకొచ్చి వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహం అని వాల్మీకులకు మోస పూరిత భూమి పూజ చేశారన్నారు. మాజీ మంత్రి బీసీల ఆగ్రహానికి గురై, ఎన్నికల సందర్భంగా గుణపాఠం చెప్పామన్నారు.

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం తానే దగ్గరుండి స్వయంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే ఏదైతే వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ ఉందో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని అన్నారు ఈ సందర్భంగా వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, వాల్మీకి సంఘం ఉమ్మడి పాల మూరు జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు, నల్లబోతుల రవి నాయుడు, వెంకటేష్ నాయుడు, ఎద్దుల రవి నాయుడు, వాల్మీకి సంఘం పట్టణ కార్యదర్శి మండ్ల రాఘవేంద్ర, సింగోటం నాయుడు, విష్ణు నాయుడు, గణేష్, రవి, వాల్మీకి నాయకులు తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనందున విద్యార్థులకు సమయానికి భోజనం అందించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునేలా చూడాలని విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు దగ్గరగా ఉండి పర్యవేక్షించాలి అన్నారు వసతి గృహ సంక్షేమ అధికారి సూచించారు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ఈ సంవత్సరం ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు చదువులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు కూడా ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలని అన్నారు అనంతరం వసతి గృహం ఆవరణ పరిసర ప్రాంతాలు, వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు విద్యార్థులకు వండిన అల్పాహారం పరిశీలించి స్వయంగా విద్యార్థులకు వడ్డించారు అనంతరం విద్యార్థులతో పాటే అయిన కూడా అక్కడే అల్పాహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ అత్యంత కీలకమని వార్షిక పరీక్షలు ప్రారంభమైనందున విద్యార్థులు అన్ని విషయాలు పక్కన పెట్టి ఏకాగ్రతతో చదువు పై శ్రద్ధ పెడితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు పరీక్షలు అనగానే విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని పరీక్షలు రాసే విధానంపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు విద్యార్థులు అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆయన అన్నారు కలలు కనండి కలలను సహకారం చేసుకోండని విద్యార్థులకు సూచించారు ఒక చదువుతోనే ఏ ఉన్నత ఉద్యోగమైనా ఏ రంగంలో అయినా మనం ఏదైనా సాధించవచ్చు అని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడిన తర్వాత పేద ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



నవతెలంగాణ : వనపర్తి

పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి అందజేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిపిఓ రమణ మూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి గత నాలుగు ఐదు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేసే వేతనాలు చెల్లించాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు నియమించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్స్, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటు వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉద్యోగులకు నెలలో మొదటి రోజు వేతనాలు చెల్లిస్తుందని గొప్పలు చెప్పుకుం టుందన్నారు.కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఐదు నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వేతనాలు చెల్లించకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూడా పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య వంశం రాము, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా అధ్యక్షులు హనుమంత్, జిల్లా కోశాధికారి పుష్ప, జిల్లా నాయకులు హనీఫ్, శ్రీను, దాసు, ఎల్లయ్య సుగ్రీవుడు, రాము, శివ, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కూలి రేట్లు పెంచాలి : ఐఎఫ్ టీయూ



నవతెలంగాణ-ఆత్మకూర్

బీడీ కూలీ 350 రూపాయలు పెంచాలని, మార్చి 16న డిమాండ్ నోటీసు కార్యక్రమానికి కార్మికులు కదిలి రావాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) నాయకులు అన్నారు. కరపత్రం ద్వారా ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర నాయకులు పి.అరుణ్ కుమార్ వివిధ బ్రాంచిల దగ్గర ప్రచారం చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 16న నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి బీడీ కార్మికుల కూలి రేట్లు పెంచుకొవడం కోసం బీడీ పరిశ్రమ ప్రధాన కేంద్రమైన చిన్నచింతకుంటలో మార్చి 16న వెయ్యి బీడీకి 350 రూపాయల కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కాలంలో ఇప్పుడున్న కూలి ఏ మాత్రం సరిపోని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో బీడీ యాజమాన్యం కూడా కచ్చితంగా అధిక మొత్తంలో ప్రస్తుతం ఉన్న కూలి పై పెంచితే మాత్రమే బీడీ పరిశ్రమ కొన్నాళ్లు కొనసాగే అవకాశం ఉన్నది లేని యెడల త్వరలోనే బీడి పరిశ్రమ మూతపడే ప్రమాదం కూడా పొంచిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ కార్మికులకు ప్రయోజనకరంగా ఉన్న అధికారులు మాత్రం యాజమాన్యంకి తొత్తులుగా మారి కార్మికులు జమ చేసుకున్న డబ్బులు, చనిపోయిన, రిటైర్మెంట్ అయినా జమైన డబ్బులు తీసుకుందామన్న అనేక కొర్రీలు పెట్టి కార్మిక వర్గానికి తమ డబ్బు తమ తీసుకునే అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాలకు పాల్పడుతుందని ఆందోళన చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో బీడీ పరిశ్రమపై ఆధారపడ్డ ప్రతి వర్కర్ మార్చి 16వ తేదీన చిన్నచింతకుంటలో జరిగే డిమాండ్ నోటీస్ సభని విజయవంతం చేయడం కోసం ప్రతి వర్కర్ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నెం, తిరుపతమ్మ ,వడ్ల లక్ష్మి, నాగేషు'వెంకటమ్మ ,యేసు,మరియమ్మ, బాలమ్మ, మన్నెమ్మ యాదమ్మ, జయమ్మ ,చిన్నయ్య, బాలకృష్ణయ్య, నాగన్న, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరైన సమయంలో కాపర్లుటీకాలు వేయించాలి

నవతెలంగాణ -వీపనగండ్ల

సరైన సమయంలో కాపర్లు టీకాలు వేయిస్తే వ్యాధులు దరి చేరవని, వేసవిలో వ్యాధుల పట్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్య ఇంచార్జి శ్యాం అన్నారు. నవ తెలంగాణతో డాక్టర్ మాట్లాడుతూ మండలంలో 14 గ్రామ పంచాయతీలో ఉన్నాయి. అయా గ్రామాలలో తెల్ల పశువులు 5570, నల్ల పశువులు 3,825, గొర్రెలు 85 , 2 91, మేకలు 4,30 3, పందులు 722, కుక్కలు 778, కోళ్ల 18, 80 8, మొత్తం 1,19, 2 97 పశు సంపద ఉంద న్నారు. వేసవిలో ఎండ తీవ్రతను గేదెలు తట్టుకోలేవు. అందుకే సరైన సమయంలో టీకాలు వేయిస్తే వ్యాధులు దరి చేరవని అన్నారు. ఏమైనా సందేహాలు సలహాలు ఉంటే కాపర్లుఈ నెంబరును సంప్రదించాలని తెలిపారు.

నేటి ప్రజా దీవెన సభ విజయ వంతం చేయండి

నవతెలంగాణ - ఆత్మకూరు



మక్తల్ మండలంలోని సంఘం బండ గ్రామంలో ఉదయం తొమ్మిది గంటలకు జరుగు ప్రజా దీవెన కార్యక్రమానికి మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ పరమేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి ,నియోజకవర్గ శాసనసభ్యులు వాటి శ్రీహరి హాజరవుతున్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

నేడు పట్టుబడ్డ వాహనాలకు వేలం పాట

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 13న బుధవారం ఉదయం 11గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల వివిధ నేరాల్లో పట్టుబడ్డ 19 వాహనాలకు నాగర్‌కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రమణయ్య మంగళవారం తెలిపారు. ఆసక్తిగలవారు రూ.5వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలన్నారు. ఒకవేళ వేలంపాటలో వాహనం రాకపోతే అదే రోజు మధ్యాహ్నం డిపాజిట్ రూపాయలు వేలంపాట దారులకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.

టీబీ ముక్త గ్రామపంచాయతీ కార్యక్రమం

బిజినేపల్లి : మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో టీబీ ముక్త గ్రామపంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మాధురి మాట్లాడుతూ మూడు వారాలకు మించి దగ్గు, తెమడ, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, సాయంకాల జ్వరం తగ్గినప్పుడు చెమటలో రక్తం పడటం కనిపించినట్లయితే పీహెచ్‌కు వెళ్లి తెమడ పరీక్షలు చేయించినట్లయితే టీబీ గుర్తించి వైద్యం ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. టీబీ ఒకరి నుండి ఒకరికి తుంపిర్ల ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో వీరయ్య, ఎంపీహెచ్వో బాదం రాజేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ తీగల సువర్ణ, ఆశా వర్కర్లు జయమ్మ, విజయ, లీల, పార్వతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : జిల్లా కేంద్రం శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ, పీజీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలలో పొలిటికల్ సైన్స్ బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. అభ్యర్థులు పీజీలో కనీసం 55శాతం, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పీహెచ్‌డీ లేదా నెట్/సెట్ గాని అర్హత కలిగి ఉండాలి. బోధన అనుభవం గల వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు మీ యొక్క జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో మార్చి 15 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

15న ఓటర్ చైతన్యంపై మానవహారం : డీఈఓ

కందనూలు : ఓటర్లలో చైతన్యం నింపి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు శాతాన్ని పెంచడం కొరకు విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలల్లో ఈనెల 15న పాఠశాల ప్రాంగణంలోనే మానవహార నిర్వహించాల ని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవిందరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చదువుతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య

తెలకపల్లి : చదువుతోనే కుటుంబాల సమాజాభివృద్ధి సాధ్యమని విద్యార్థులు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదవాలని అప్పుడే ఉన్నతమైన గ్రేడ్ సాధించగలుగుతారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ గౌడ్, నిర్వాహకులు ఏం.విజయ్ గౌడ్, ఉపాధ్యాయులు రాము, సతీష్, మల్లేష్, ఆంజనేయులు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు

కందనూలు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోనీ నాగనూల్‌లో సంచార వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి, జిల్లా యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై రామున్ గౌడ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫేస్బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్‌లో, వచ్చే లింకులపై క్లిక్ చేయదని, వాటి ద్వారా మీ డాటా మొత్తం వారు సేకరిస్తారన్నారు దీని ద్వారా వ్యక్తిగతంగా బ్లాక్ మెయిల్ చేస్తారని, ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ ఆధార్, పాన్ కార్డ్ అకౌంట్ డీటెయిల్స్ అడిగితే ఇవ్వద్దన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్లలోని ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖమంత్రిగా శివమణి, కలెక్టర్‌గా సురేష్, ఎంఈఓగా మమత, హెడ్మాస్టర్‌గా రజితచారి వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.రాజశేఖర్రావు, ఉపాధ్యాయులు ఉమాదేవి, మొగులయ్య, మాధవ రావు, మనోహర్, ప్రమోదిని, శివుడు, వినయ్‌కుమార్, తిరుపతమ్మ, పాల్గొన్నారు.

వెల్దండ : మండల పరిధిలోని రాచూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులైయ్యారు. విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా క్రిరిషిట్, ఎంఈఓగా కావ్య, డీఈవోగా వాసవి, నితిశా చారి, ప్రమనిత, అక్షయ్, ధరణి, పరిమిల, శుసంత్, వైష్ణవి, శశాంక్‌లు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్, పాఠశాల హెచ్ఎం వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు జ్యోష్ణ, శ్రీలత, శ్రీనివాసరావు, నారాయణరావు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు రావాలి

- ఎంపీడీవో విజయ్ కుమార్

ఊరుకొండ : మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన కూలీలు జాబ్ కార్డు కలిగి ఉన్నట్లయితే తప్పనిసరిగా ఉపాధి పనులకు హాజరుకావాలని ఎంపీడీవో విజయ్ కుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఇప్పపహడ్, బొమ్మరాజు పల్లి గ్రామాలను సందర్శించారు. ఉపాధి పనులను కొలతల ప్రకారం చేస్తేనే సరైన కూలి పడుతుందనీ, ఉపాధి పనులు తనిఖీ సందర్భంగా ఉపాధి కూలీల హాజరు, మస్టర్ కాపీలను పరిశీలించారు. ఉపాధి పనులకు జాబ్ కార్డు కలిగిన కూలీలు ఖచ్చితంగా హాజరు కావాలనీ, ఉపాది కూలీలకు కావాల్సిన కనీస సదుపాయాలు త్రాగునీరు, నీడనిచ్చే షెడ్డు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులుగా మద్యం లిఫ్టింగ్ బంద్

- మద్యం గోదాంలోనే నిలిచిపోయిన వాహనాలు



తిమ్మాజిపేట : మద్యం వాహనాలకు సంబంధించి కొన్నాళ్లుగా వాణిజ్య పన్నులశాఖ, ఎక్సైజ్ శాఖల మధ్య నెలకొన్న 'ఈ-వేబిల్లుల' వివాదం చివరికి రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా చేసింది. డిపోల నుంచి మద్యం రవాణా వాహనాలు బయటకు రాగానే ఈ-వేబిల్లులు లేవంటూ వాహనాలను వాణిజ్య పన్నుల అధికారులు సీజ్ చేస్తుండటంతో రెండు రోజులుగా వైన్ షాప్ ఓనర్లు మద్యం లిఫ్టింగ్ యజమానులు నిలిపివేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 264 వైన్ షాపులు, 48 బార్ల ఓనర్లు ఎక్సైజ్ శాఖ ఆధీనంలోని మద్యం డిపో నుంచి మద్యంని లిఫ్ట్ చేస్తుంటారు. ఈ డిపోల నుంచి వ్యాన్లు, ఇతర పెద్ద వాహనాల ద్వారా తమవైన్ షాపుల వరకు తీసుకెళ్తుంటారు. అయితే మద్యం రవాణా వాహ నాలకు 'ఈ-వేబిల్లులు' ఉండాల్సిందేనంటూ వాణిజ్య పన్నుల శాఖ పట్టు బడుతుండగా.. అవసరం లేదని ఎక్సైజ్ శాఖ శనివారం నుంచి ఈ వ్యవహారం ఎటూ తేలక పోవడంతో ఎక్కడిక క్కడ వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మద్యం రవాణా వాహనాలను సీజ్ చేస్తున్నారు. మద్యంతో కూడిన వ్యాన్లను పోలీస్ స్టేషన్లలో పెట్టేస్తున్నారు. దీంతో సోమవారం, మంగళవారం వైన్ షాప్ ఓనర్లు మద్యం తీసుకు వెళ్లడం నిలిపేశారు. తిమ్మాజిపేట టీఎస్ బీసీఎల్ స్టాక్ పాయింట్ నుంచి మద్యం బయటకు వెళ్లలేదు స్టాక్ తీసుకున్న వాహనాలను స్టాక్ పాయింట్ నుంచి బయటకు తేవడానికి బయపడుతున్నారు. మద్యం గోదాంల నుంచి ఇతర జిల్లాలో శనివారం మద్యాన్ని తీసుకువెళ్తున్న హనాలను సీజ్ చేయడంతో విషయం రాష్ట్రవ్యాప్తంగా పాకడంతో మద్యాన్ని తీసుకువెళ్లడానికి ఎవరు సాహసించడం లేదు. దీంతో గత రెండు రోజులుగా మద్యం షాపుల్లో స్టాక్ అయిపోవడంతో మద్యం షాపుల యజమానులు ఎటు తోచక తిమ్మాజీపేట మద్యం గోదాకు వచ్చి వాహనాలను ఇక్కడే నిల్పివేశారు.

ఎన్నికల విధుల్లో సెక్టార్ అధికారుల బాధ్యతలే కీలకం

- మాస్టర్ ట్రైనర్ గోపాల్ నాయక్

నవతెలంగాణ-కందనూలు



లోక్‌సభ ఎన్నికల విధుల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని మాస్టర్ ట్రైనర్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన ఎన్నికల సెక్టార్ అధికారులకు ఎన్నికల విధులు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశం ఈవీఎం యంత్రాల పనితీరుపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సెక్టార్ అధికారులు, పాల్గొన్నారు.

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలి

- పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉయద్‌కుమార్
- పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలి



నవతెలంగాణ- కందనూలు

కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల విధులను సహాయ రిటర్నింగ్ అధికారులు, అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సంసిద్ధతపై నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అదనపు కలెక్టర్లు, మూడు జిల్లాల 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని సహాయ రిటర్నింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, అధికారుల విధులపై కలెక్టర్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అల్లంపూర్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్డీవోలు, సహాయ రిటర్నింగ్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను, బాధ్యతలను భారత ఎన్నికల సంఘం, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వర్తించాలన్నారు. ప్రతీ ఒక్క అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసి మార్గదర్శకాలను చదవాలని సూచించారు. ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకుని వారికి సరైన శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల విధుల్లో అధికారులు పక్షపాతం, నిర్లక్ష్యం లేకుండా పని చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారంరోజుల్లో ఒక్కో సెక్టర్ పరిధిలో 9 పోలింగ్ కేంద్రాలకు మించి ఏర్పాటు చేయకూడదన్నారు. తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏవైనా ఘర్షణలు తలెత్తిన సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వివరాలను తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఆవాస ప్రాంతాల చెంచుల ఓటర్ల నమోదు, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లకు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈవీఎంల తరలింపు, అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావాలసిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ప్రకటన చేయనుందని, అందుకు అనుగుణంగా ప్రకటన వెలువడిన వెంటనే అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే పర్యవేక్షణ బృందాలు సర్వేలన్స్ ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్-ఎస్‌టీ పర్యవేక్షణ బృందాలను సంసిద్ధం చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేలా స్వీప్ కార్యక్రమాలను విరివిగా నిర్వహించి పోలింగ్ శాతాన్ని పెంచేలా కృషి చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిసేలా ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అందుకు సమావేశంలో తీసుకున్న అంశాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. నూతన ఓటర్ల నమోదు ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్‌లు, కుమార్ దీపక్, కె.సీతారామారావు, గద్వాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, వనపర్తి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, వనపర్తి రెవిన్యూ అదన కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, కార్తీక్ కుమార్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గం ఆర్డీవోలు, మూడు జిల్లాల, మండలాల తహసిల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు
- సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ

నవతెలంగాణ-కందనూలు

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాత కలెక్టర్ ఆఫీసు నుంచి ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 60వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని, గ్రామాల్లో పారిశుద్ధ్యం మంచినీటి సరఫరా వీధి లైట్స్ డంపింగ్ యార్డ్స్ హరితహారం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు తదితర పనుల్లో రోజు పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు దాదాపుగా 6నెలల నుంచి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీని మూలంగా గ్రామ పంచాయతీ కార్మికుల యొక్క ఆర్థిక పరిస్థితి దిగజారి రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని కాబట్టి కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులలో అత్యధికులు దళితులు బలహీన వర్గాలకు చెందిన పేద కార్మికులు పనిచేస్తున్నారని, అటువంటి కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో గత 6 నుంచి 7నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వీరికి నెలకు రూ.8500 వేతనాన్ని ఇస్తూ ఒక కార్మికుడు చెల్లిస్తుందని, గ్రామపంచాయతీ కార్మికులలో ప్రజల అవసరాల మేరకు అదనంగా కార్మికులను నియమించి పాత కార్మికుల జీతాలను అదనపు కార్మికుల కలిపి ఇవ్వడంతో నెలకు 3,500 నుంచి 4000 మాత్రమే ఒక కార్మికునికి వేతనం వస్తుందన్నారు. చాలీచాలని వేతనాలతో అప్పులు చేసుకొని బతకాల్సిన పరిస్థితి రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సిబ్బందికి ఏర్పడిందన్నారు. పాత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో వేతనాలు సరిగా రావడం లేదని, కొత్త ప్రభుత్వంలోనైనా ప్రతి నెల 5వ తేదీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్‌గా గుర్తించాలని, విధి నిర్వహణలో మరణించిన గ్రామపంచాయతీ కార్మికులకు 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాటిటీ సౌకర్యాలు కల్పించాలని 8గంటల పని దినాన్ని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ అర్జిత సెలవు దినాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు రామకృష్ణ, సయ్యద్, బాలరాజు, జి.స్వామిని, రామకృష్ణ, శ్రీశైలం, కాసిం, రాము, లింగస్వామి, రాములు, ముత్యాలమ్మ, చిట్టెమ్మ, మహబూబ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



24 రోజుల సమ్మె హామీలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు
- అంగన్వాడీలకు బయోమెట్రిక్ పెట్టే విధానాన్ని ఉపసంహరించుకోవాలి



నవ తెలంగాణ-కందనూలు

గతంలో 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మార్చి 2న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీడీఎస్ శాఖ సమీక్ష సమావేశం సందర్భంగా పౌష్టికాహారం దుర్వినియోగం అవుతుందని దానికోసం జాగ్రత్తలు చేపట్టాలని ఒక ముఖ్యమంత్రి చెప్పడం అంగన్వాడీ వ్యవస్థనే అవమానించడమన్నారు. కావున ఐసీడీఎస్‌లో బయోమెట్రిక్ విధానాన్ని, సీసీ కెమెరాల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం అంగన్వాడీ టీచర్స్‌ను అండ్ హెల్పర్స్ దొంగలుగా చిత్రీకరించడమేనన్నారు. 60ఏళ్ల క్రితం ఏర్పడిన ఐసీడీఎస్ వ్యవస్థను ఈ దేశంలో ఈ రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు పాలించిన సందర్భాలలో కూడా ఎవరు కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఇప్పటికీ అంగన్వాడీ కేంద్రాలకు సొంత బిల్డింగులు లేకపోవడం వల్ల కిరాయి ఇండ్లలో అంగన్వాడీ కేంద్రాలు నడుపుతున్నారని వీటిపైన దృష్టి పెట్టకుండా కేవలం బయోమెట్రిక్ విధానం ద్వారా సీసీ కెమెరాల ద్వారా వ్యవస్థ బాగుపడుతుందనుకుంటే ప్రభుత్వం పొరపాటుపడ్డట్టేనన్నారు. గతంలో 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగుల శిబిరం దగ్గరకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీ వేతనం పెంచుతామని చెప్పిన ప్రభుత్వం వాటి పైన ఏమాత్రం స్పష్టత ఇవ్వకుండా కేవలం పనికిరాని ఫోన్‌లు ఇచ్చి వాటి ద్వారా ఆన్లైన్ పనిచేయమని చెబితే చిన్నచిన్న అక్షరాలతో కళ్ళు కనిపియ్యక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వాటి స్థానంలో ట్యాగులు వెంటనే ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి తీసుకున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వర్, దశరథం, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ వెంకటమ్మ, అలివేల, సుచిత్ర, రజి యా, చంద్రకళ, చెల్లెలు, అంజనమ్మ, సుగుణ, జయ, కవిత, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆవిర్భావం మహిళా ఉద్యమాలకు స్ఫూర్తి

- రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత

నవ తెలంగాణ- కందనూలు



అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావం సంద ర్భంగా మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత మాట్లాడుతూ మోటూరు ఉదయం ఆధ్వర్యంలో ఆంధ్ర మహి ళా సంఘంగా ఏర్పడి 1981 ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకుని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఉద్దేశించి అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘంగా ఏర్పడి మహిళలకు రక్షణగా మహిళా హక్కుల సాధనకై మహిళలపై జరుగుతున్న దాడులకు హింసకు హత్యలకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలకు రక్షణగా మేమున్నామంటూ ఐద్వా భరోసా నిస్తుందని, ఇందుకు ఉదాహరణ బిల్కీస్ భాను కేసులో నిందితులకు ప్రధాని బెయిల్ ఇప్పించి సన్మానాలు చేసినా కూడా విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మళ్లీ పిటిషన్ వేసి సుప్రీంకోర్టు కూడా ఆలోచించే విధంగా ఐద్వా ఆల్ ఇండియా నాయకురాలు సుభాషిని అలి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి దోషులను జైలుకు పంపే వరకు పోరాడిన చరిత్ర ఉందని, అలాగే ఢిల్లీలో జరిగిన ఘటనపై అత్రాస్లో జరిగిన ఘటనపై కానీ ఇలా దేశ నలుమూలల ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన ఐద్వా వారికి అండగా ఉంటుంద న్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈశ్వర మ్మ లింగమ్మ మంజుల పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడిన సందర్భంగా మంగళవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహిళా సంఘం జెండాను అధ్యక్షురాలు ఆదిలక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకురాలు గోవిందమ్మ, లక్ష్మి దేవమ్మ, చిట్టెమ్మ, రజిత, మహిళా సంఘం నాయకురాలు గోవిందమ్మ, దేవమ్మ లక్ష్మి, పద్మ, వెంకమ్మ రాధ పాల్గొన్నారు.

సృజనాత్మకతను బయటకు తీయడానికే 'టాలెంట్' టెస్ట్

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్

నవ తెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ టాలెంట్ టెస్ట్ పరీక్షను స్థానిక నేషనల్ హైస్కూ ల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వహీద్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం కోసం ఈ టాలెంట్ పరీక్షా ఉపయోగపడుతుందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల పక్షాన ఉద్యమాలు పోరాటాలే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను నైపుణ్యాన్ని వెలికితీయడానికే ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో భయాందోళనకు గురికాకుండా ముందుగా ప్రిపరేషన్ కావడానికి ఉపయోగపడుతుంది. ఇలా మొదటి బహుమతి రూ.3వేలు, రెండో బహుమతి రూ.2వేలు, మూడో బహుమతి వెయ్యి రూపాయలు విద్యార్థులకు అందజేస్తామని, అదేవిధంగా జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి.సయ్యద్, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, జిల్లా నాయకులు సుల్తాన్, రవి, లక్ష్మణ్, కుర్మయ్య, అవినాష్, గణేష్, పాల్గొన్నారు.





కొల్లాపూర్ : విద్యార్థుల్లో భయాందోళన పోగొట్టడానికి మోడల్ టెస్ట్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివవర్మ మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గర్ల్స్ హై స్కూల్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ టాలెంట్ టెస్ట్ పత్రాలను విడుదల చేశారు. అనంతరం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.

కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయురాలు లక్ష్మమ్మ, రమాదేవి, ఉపాధ్యాయులు నరేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు భైరవ, శివ, చందు, కళ్యాణ్, గణేష్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..
లే అవుట్‌లకు అనుమతివ్వాలి : అదనపు కలెక్టర్



నారాయణపేటటౌన్ : ప్రభుత్వ నిబంధనలకు లోబడి లే అవుట్లకు అనుమతి ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం నారాయణపేటలోని సర్వే నెంబర్ 197, 392 లే ఔట్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. లేఅవుట్ చేసిన స్థలాలను అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లే అవుట్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాణా ప్రతాప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముంపుగ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం సంగంబండ ప్రాజెక్టు ముంపు గ్రామాలైన నెడగం, ఉజ్జయిలి ప్రాంతంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం పర్యటించారు. ఈ సంద ర్భంగా ప్రజల సాధక, బాధకాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో టీకేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీ టీసీ లక్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ్, గోపాల్ రెడ్డి, మౌలాలీ, నాగప్ప, శివరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి కుమార్ , నెడగం, ఉజ్జయిలి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ..
నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి గ్రామం దగ్గర నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవనంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నూతన ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో కొనసాగుతున్న మెడికల్ కళాశాల తరగతి గదులు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్లు, అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ, ల్యాబ్లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్ నిర్మాణ పనులను ఏప్రిల్ లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి వెళ్లి అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గదిని, కంటి పరీక్షల విభాగం, డెంటల్, జనరల్ ఫిజీషియన్ గదులతో పాటు అతిసార వార్డును చూసి, అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. రోగుల వద్ద నర్సులు దురుసుగా ప్రవర్తించకుండా చూడాలని అక్కడున్న హెడ్ నర్సు కు సూచించారు. ఆస్పత్రి ఆవరణలో ఇటీవల వేసిన సీసీ రోడ్‌ను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో రోగుల బంధువులు విశ్రాంతి తీసుకునేందుకు నిర్మించిన షెడ్డు చుట్టూ గ్రీన్ కవర్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెట్ డాక్టర్ రంజిత్ కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంవో పావని, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు..
బయోమెట్రిక్ విధానాన్ని విరమించుకోవాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : అంగన్వాడీ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలని ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామా రెడ్డి, బాల్‌రాం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరానికి సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు హాజరై మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు ఒక్క పూట బడితో పాటు, మే నెల టీచర్లకు, హెల్పర్లకు సెలవులు ఇవ్వాలని, 24 రోజుల సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని, హెల్పర్లను పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ ధర్నాకు అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ అధ్యక్షత వహించారు. మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికహారం దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌లను దొంగలుగా ఆరోపించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలని అంశాలు సమావేశంలో చర్చించలేదని, 48 సం.గా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు సమావేశంలో చర్చించలేదని, వీటన్నిటిని పక్కనపెట్టి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్ లను అవినీతిపరులని ఆరోపించడం అన్యాయం, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. గతం లో 24 రోజుల సమ్మె సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలతో పాటు సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడితో పాటు మే నెల అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు ఒకేసారి సెలవులు ఇవ్వాలని కోరారు. సమ్మె అనంతరం ఈ సమస్యపైన పరిశీలించి పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం మంత్రులు హామీ ఇచ్చారు. ఆ అంశాలను కొత్త ప్రభుత్వానికి సంబంధిత మంత్రి అధికారులకు అనేకసార్లు తెలియజేశామని, ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కారం చేయలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ కుటుంబ సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారన్నారు. ఆ పనికి ఆటంకంగా ఉన్న అంశాలు పరిశీలించాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు ఇచ్చి చాలా సంవత్సరాలు అవుతుందని, అవి పని చేయడం లేదని, స్టోరేజ్ ఫుల్ అయిందని, 24 గంటలు ఆన్‌లైన్ పని చిన్న ఫోన్ లో చేయడం వల్ల కంటి సమస్యలు పెరిగి కండ్లు కనపడకుండా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ పని కోసం ఫైవ్ జి డాటా టెక్నాలజీ తో కొత్త ట్యాబ్ ఇవ్వాలని, ఆన్‌లైన్ పనికి వేతనం పెట్టే షరుతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, రెండో పీఆర్సీ లో ఐదు శాతం ఐ ఆర్, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్గా అప్డేట్ చేస్తామని జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు, ప్రమాద బీమా,మే నెల సెలవులు ,ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చూస్తామని మిగిలిన సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ హామీ వెంటనే నెరవేర్చాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని ధర్నా శిబిరం దగ్గరకు వచ్చిన తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ , సీఐటీయూ జిల్లా నాయకులు గోవింద్‌రాజ్ , జోషి , అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రసంగించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మంజుల,పుష్ప, వరలక్ష్మి, భారతి, ప్రసూన, చంద్రకళ, ఉమా మహేశ్వరి, నారాయణమ్మ లక్ష్మి,శారద, సుజాత, పద్మ, సువర్ణ, రాణి, శారద,వాణి, కవిత, డి.విజయలక్ష్మి, రామేశ్వరి, లక్ష్మి, యశోద, శ్రీలత, వెంకటమ్మ, రాధిక, ఎం. జయమ్మ వివిధ మండలాల అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు పెన్నుల అందజేత



నర్వ : మక్తల్ వాసవీ క్లబ్ చైర్మన్ పాలుట్ల బాల్‌రాజ్ శెట్టి ఆధ్వర్యంలో మండలంలోని పెద్దకడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ మక్తల్ ప్రెసిడెంట్ పాలుట్ల బాల్ రాజు శెట్టి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో 10/10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు క్లబ్ తరపున రూ.2016/-రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని అందచేస్తామని ప్రకటించారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలకు ఏమైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించే విధంగా ఎప్పుడు అందుబాటులో ఉండి తమవంతు సహాయ, సహకారాలు అందజేస్తామని మాజీ సర్పంచ్ పీ. శశిరేఖ అన్నారు. పదవ తరగతి పెద్ద కద్మూరు పాఠశాల విద్యార్థులు 10/10 గ్రేడ్ సాధించి మండల టాపర్లు గా నిలిచిన వారికి గ్రామం తరఫున తగిన బహుమతులను అందజేస్తామని పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ బలరాం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ కిషోర్ శెట్టి ట్రెజరర్ శ్రీనివాస్ శెట్టి ఆర్యవైశ్య సంఘ మండల సెక్రెటరీ వెంకటేష్ శెట్టి, పెద్ద కడుమూరు గ్రామ పెద్దలు జగన్మోహన్ రెడ్డి,రామన్ గౌడ్, సాతర్ల సత్యన్న, సుదర్శన్ గౌడ్ ,కుమార్ శెట్టి, భాస్కర్ శెట్టి, గ్రామపెద్దలు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

- ఎస్ఐ షేక్ మహ్మద్ నవీద్



క్రిష్ణా : ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా నియమించుకోవాలని కృష్ణ మండల షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు, మండల కేంద్రంలో మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పురవీధులలో పోలీస్ సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహిం చడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బల గాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని ఎస్సై తెలిపారు, కృష్ణ టౌన్, హిందూ పూర్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగా లతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడు ంటారని, ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఎన్నికలను శాంతి యుత వాతావరణంలో ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులలో..
సాధారణ ప్రసవాలు చేయాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి
- ప్రైవేట్ ఆసుపత్రులలో సిజేరియన్ కాన్పులపై సమీక్ష



నారాయణపేటటౌన్ : ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కే.సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సింగారం ఎక్స్ రోడ్ దగ్గర గల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం ప్రసూతి నిర్వహించే ప్రైవేటు నర్సింగ్ హోండైరెక్టర్లకు, వైద్యులకు సిజేరియన్ కాన్పులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి హాజరై మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని , సిజేరియన్ కాన్పులు నిర్వహించరాదని, ఒకవేళ సిజేరియన్ కాన్పులు నిర్వహిస్తే ఆయా ఆసుపత్రులను తనిఖీ చేస్తామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని , అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో డాక్టర్ శైలజ, ప్రైవే టు ఆసుపత్రుల డైరెక్టర్లు, సంబంధిత డాక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



క్రిష్ణా: మండలంలోని కున్సీ, గురుజాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. కున్సి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.10 లక్షలు, గురుజాల గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తుందని, రాబోయే రోజుల్లో గ్రామాల రూపురేఖలు మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజప్ప గౌడ, రవి గౌడ, పల్లే సురేష్, సిద్దప్ప మాస్టర్, రామచందర్, శ్రీనివాస్, నర్సప్ప, శివకుమార్, సంతోష్ గౌడ, సబు గౌడ్, సుదర్శన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బాలు తొలగించాలని వ్యాపారులకు నోటీసులు



మరికల్ : మరికల్ మండలకేంద్రంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాలలో డబ్బాలు వేసుకున్న వ్యాపారులకు డబ్బాలు తొలగించాలంటూ నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. గ్రామపంచాయతీ అధికారుల, మరికల్ గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేశారు.ఈ నోటీసులు మొదటి విడతగా కొంత మందికి ఇవ్వడం జరిగిం దన్నారని, మరికల్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి నరేందర్, మరికల్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిలు తెలిపారు. మరికల్ గ్రామంలోని మాధవరం గ్రామానికి వెళ్లే రహదారిలో గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాలలో కొందరు వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. ఇట్టి దుకాణాలు కోర్టు పరిధిలో ఉన్నాయని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న దుకాణాలు 2024 డిసెంబర్ 31 వరకు అగ్రిమెంట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అట్టి దుకాణాలకు అగ్రిమెంట్లు పూర్తయిన తర్వాత 2025లో కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులను అందజేసి ఖాళీ చేయిస్తామన్నారు. నోటీసులు తీసుకున్న వ్యాపారస్తులు గ్రామపంచాయతీ అధికారులకు సహకరించాలని కోరారు

నమూనా మండల సర్వసభ్య సమావేశం





ఉట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామ ఉన్నత పాఠశాలలో నమూనా మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీగా భరత్, ఎమ్మెల్యేగా వేణు, జెడ్పీ చైర్‌పర్సన్‌గా శిరీష, ఎంపీపీగా అర్చన, ఎంపీడీవోగా నందిని, తహసీల్దార్ గా ప్రణీత, ఎస్సైగా లత కుమారి, డాక్టర్‌గా నవ్య వ్యవహరించగా 52 మంది విద్యార్థులు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారుల పాత్రలు పోషించారు. రసవత్తరంగా సాగిన ప్రశ్నోత్తరాలు...గ్రామాలలో వివిధ సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. పలు సమస్యలపై ఎమ్మెల్యే ఎంపీలతో కొందరు సర్పంచులు ఎంపీటీసీలు వాగ్వాదానికి దిగారు. దీనికి ప్రతిస్పందనగా ఎంపీ, ఎమ్మెల్యేలు తాము చేస్తున్న కృషిని దీటుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సెక్టోరియల్ అధికారులు రాజేంద్రకుమార్, నాగార్జునరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పాత్రల్లో లీనమై సభను విజయవంతంగా కొనసాగించారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలిగి మంచి పరిజ్ఞానం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం రాయల్ హాన్న, జగన్నాథరావు, నరసింహ, భాస్కర్, శ్రీధర్, సీఆర్పీ రాజశేఖర్, రేవతి, జ్యోతి, రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వపరిపాలన దినోత్సవం

ఉట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు , విద్యార్థుల తల్లిదండ్రులు , తదితర పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుల బృందం, ప్రజలు పాల్గొనాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఉట్కూర్ : మండలకేంద్రంలోని ఎంపీ సీపీఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా సిద్దు నాయక్ , డీఈఓగా దీక్షిత , ఎంఈఓగా శ్రీవిద్య , పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలుగా నందిత పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునంద , ఉపాధ్యా యులు శకుంతల, ప్రభా , రంభ, శిరీష , రాధ, దేవి , రమేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలి

- బీ.బీ.బీ.పీ, మెంటర్ రేణుక , జెండర్ స్పెషలిస్ట్ అనిత

మక్తల్: ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని బి.బి.బి.పి, మెంటర్ రేణుక , జెండర్ స్పెషలిస్ట్ అనితలు అన్నారు. మహిళభివృద్ధి , శిశు సంక్షేమా శాఖ, బేటి బచవో - బేటి పడావో అధ్వర్యంలో మక్తల్ మండలం మై నార్టీ కాలనీలో మైనార్టి కమ్యూనిటి వారితో అవగహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. బేటి బచవో బేటి పడావో పథకం ముఖ్య ఉద్దేశ్యం ఆడపిల్లలను చదివించడం వారిని ఎదగనిద్దాం అని అమ్మాయిలను పుట్టానివ్వాలని, అన్ని రంగాలలో రాణించాలి అని చెప్పారు. ఎవరు కుడా చిన్న వయసులో వివాహాలు చేయరాదని, చేసే వారిని కుడా ప్రోత్సహించరాదని అన్నారు. బి.బి.బి.పి, మెంటర్ రేణుక , జెండర్ స్పెషలిస్ట్ అనిత ముస్లిం పెద్దలు ఖాజీ. మహ్మద్ సాధిక్ మట్లాడుతూ. మా పిల్లల చదువు కోసం తగిన ఏర్పాట్లు చేయాలని, మైనార్టీ కాలనీలలో పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రలను ఏర్పాటు చేసి అన్ని రంగాలలో కమ్యూనిటీ పిల్లలను తీసుకురావడానికి మేము సహకరిస్తాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో అమీన్ బెగం, సోఫియా బేగం , రిజ్వానా బేగం , కౌసర్ బేగం, సాధియ బేగం , పాతీమా , సోఫీయ బేగం, బాలికలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ బోర్డ్ స్క్వాడ్



గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డ్ స్క్వాడ్ మంగళవారం సందర్శించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే భౌతిక శాస్త్రం రెండవ సంవత్సరం, ఎకనామిక్స్ రెండవ సంవత్సరం , ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 322 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ రెడ్డి డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ తెలిపారు.

సీసీ కెమెరాలు తొలగించాలని వినతి



జోగులాంబ గద్వాల : అంగన్వాడీ సెంటర్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, బయో మెట్రిక్ విధానాన్ని నిరసిస్తూ తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎమ్మెలమ్మ , నాయకులు చిట్టెమ్మ , మాదవి, కాంతమ్మ శాంతమ్మ, నర్మదా , పుష్ప వతి భారతి సుఖప్రియ వరలక్ష్మి, లక్ష్మి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఎద్దడి నివారణకు..

చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గద్వాల్ పరిధిలోని గోనుపాడు గ్రామంలో మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా వేసవిలో తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు. నీరు వృథా కాకుండా చూడాలని, ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని సూచించారు.లీకేజీలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తాగు నీరు, బల్క్‌వాటర్ సౌలభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన ఏడు రిజిస్టర్లను, క్లోరోస్కోప్ ద్వారా నీటి స్వచ్ఛతను పరిశీలించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్, ఈఈ శ్రీధర్ రెడ్డి, డీఈలు, ఏఈ లు, ఎంపీడీఓ ఉమాదేవి, గ్రామ ప్రత్యేక అధికారి శివకుమార్, ఎంపీఓ చెన్నయ్య గ్రామ కార్యదర్శి సాలేహ పాల్గొన్నారు.

బీఎస్పీ మహిళా నియోజకవర్గ కన్వీనర్‌గా ముత్యాల శ్రీవాణి



గట్టు : మండలకేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మహిళా కన్వీనర్‌గా కుమారి ముత్యాల శ్రీవాణిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాజ్యాధికార దిశగా అడుగులు వేసే విధంగా ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో పనిచేసే మహిళలకు బహుజన్ సమాజ్ పార్టీలో ప్రాధాన్యత ఇచ్చినందుకుగాను నేను గర్విస్తున్నానని, తనను కన్వీనర్‌గా నియమించినందుకు నియోజకవర్గ కమిటీ, జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, నియామక పత్రం అందజేసి బహుజన్ సమాజ్‌పార్టీకి అనుగుణంగా నిబంధనలను పాటిస్తూ బహుజన అభ్యున్నతికి కృషి చేయాలని మణికుమార్ అన్నారు. గద్వాల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారిసునందు , నియోజక వర్గ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి (మున్నూరు కాపు) ఉపాధ్యక్షుడు సవరాన్నా, ప్రధాన కార్యదర్శి ముని , కోశాధికారి వెంకటన్న, కార్యదర్శి తిమ్మప్పలు, మండల అధ్యక్షుడు సునీల్, ప్రశాంత్, సెక్టర్ కమిటీ అధ్యక్షులు రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన ఎంపీపీ




గట్టు : మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును గట్టు ఎంపీపీ, జె విజయ్ కుమార్ మంగళవారం హైద రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల సమ స్యలను వివరి ంచారు.

15 న గుండాలలో వైద్య శిబిరం

వెల్దండ : మండలపరిధిలోని గుండాల గ్రామ పంచాయితీలో వెలసిన ద్వాదశ జ్యోతిర్లింగ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 15న యెన్నమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నట్లు యెన్నమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ డా?? యెన్నం హరికాంత్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు, మందులు ఉచితంగా అందజేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చేపల వేటకు వెళ్లి.. వ్యక్తి మృతి

బల్మూరు : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బిల్లకల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ బాలరాజు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బిళ్ళకల్ గ్రామానికి చెందిన వెంకటయ్య (50) అనే వ్యక్తి తన చెల్లెలు లక్ష్మమ్మ ఇంటి వద్ద రాత్రి 9 గంటల సమయంలో భోజనం చేసి చేపలకు పోయి వస్తానంటూ వెళ్లాడని, ఉదయం వరకు రాకపోవడంతో చుట్టుపక్కల చెరువులను వెతికి చూడగా గ్రామ శివారులో ఉన్న ఎర్రగుంట చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య గత కొంతకాలం క్రితమే మరణించిందని, తను ఇంటివద్ద ఒక్కడే ఉంటున్నాడని, అప్పుడప్పుడు చెల్లెలు ఇంటికి వస్తూ పోతుండేవాడని తెలిపారు. మృతుడి చెల్లెలు లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మహిళల హక్కులను కాపాడుకుందాం

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్వేచ్ఛ, సమానత్వం కోసం, మహిళల హక్కులను కాపాడుకుందామని, మహిళా పోరాటాలకు స్ఫూర్తి అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ. నర్మద అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా సెంటర్‌లో సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. మార్చి 8 ఈ పేరు వినగానే మహిళలు దోపిడీపై చేసిన అనేక పోరాటాలు , 150 సంవత్సరాల క్రితమే నాటి మహిళలు సాగించిన పోరాటాలు, ఆ పోరా టాలకు నాయకత్వం వహించిన నాయకురాళ్లు, కమ్యూ నిస్టు పార్టీల ప్రోత్సాహంతో అమెరికా యూరప్ జర్మనీ వంటి దేశాల్లో మహిళలు నడిపిన ఉద్యమాలు ఆ ఉద్యమాల్లో అమరులైన వీరవనితలు గుర్తుకు వస్తారని పేర్కొన్నారు. 1908వ సంవత్సరంలో అమెరికా లోని న్యూయార్క్ నగరంలో 15వేల మంది బట్టల మిల్లులో పని చేసే మహిళా కార్మికులు ప్రదర్శన జరిపారని, ఆ ప్రదర్శన పై ప్రభుత్వ ధమనకాండ తుపాకీ కాల్పుల్లో 146 మంది మహిళలు వీరమరణం పొందారని పేర్కొన్నారు. ఆ తర్వాత కాలంలో జరిగిన ఉద్యమాలు అంతకుముందు జరిగిన పోరాటాలకు స్ఫూర్తిగా 1910లో డెన్మార్క్ నగరంలోని కోపెన్ హెగెన్‌లో జరిగిన రెండవ ఇంటర్నే షనల్ సోషలిస్ట్ మహిళా కాన్ఫరెన్స్‌లో మార్చి 8న అంత ర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల హక్కుల పోరాట రోజుగా నిర్వహించాలని సోషలిస్టు నాయకురాలు క్లారా జ ట్కిన్ అధ్యక్షతన జరిగిన మహాసభ తీర్మానించిందని పేర్కొ న్నారు. నాటి నుంచి అనేక దేశాలు మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు.1975లో ఐక్యరాజ్యసమితి కూడా మార్చి 8 మహిళా హక్కుల పోరాట దినోత్సవంగా నిర్వహించాలని ప్రకటించినట్లు వివరించారు. నాటినుంచి మనదేశంలో మార్చి 8న అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. 2024 మార్చి 8 ని స్త్రీ పురుష సమానత్వం కోసం పెట్టుబడులు పెట్టాలని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చిందని అన్నారు. 76 సంవత్స రాల ఆజాది అమృతంతంతంతత మహోత్సవాలు నిర్వహించాలని మన ప్రధాని చెబుతున్నారని, మనువాదం, ఫాసిజం పితృస్వామ్య భావజాల ఉక్కు పాదాల కింద స్త్రీ మాన, ప్రాణ అస్తిత్వాలు నలిగిపోతున్నాయని అన్నారు. ఎందులో ఘనత సాధించి నందుకు ఈ అమృత మహోత్సవాలు జరపాలని ప్రశ్నిం చారు. తమ సర్వస్వాన్ని త్యాగం చేసి పోరాడి స్వాతంత్ర్యం సాధించుకున్నాం.. మన రాజ్యాంగం కల్పించిన అవకా శాలతో మహిళలు పోరాడి అనేక హక్కులు చట్టాలు సాధించుకున్నారని, 1961 వరకట్న నిషేధ చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, సతీసాగమన నిషేధం, గృహహింస నిరోధక చట్టం 2005, లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013, ఆస్తిహక్కు 2005, పీఎన్ డీటీ యాక్ట్ 1994 (కడుపులో ఉన్న బిడ్డ ఆడ మగ అని చెప్పడం నేరం), స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు సాధించుకున్నామని తెలిపారు. మహిళా ఉద్యమాల ద్వారా వచ్చిన అవకాశాలు కలిగిన చైతన్యం ద్వారా అనేక రంగాలలో స్త్రీ తన ప్రతిభను చాటుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో పతకాలు సాధించి ప్రపంచానికి భారతదేశ కీర్తిని చాటారని, శారీరక వైకల్యాలను అధిగమించి వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని అందుకుని స్త్రీ, పురుషులకు ఏమాత్రం తక్కువ కాదని నిరూపించు కుంటున్నారన్నారు. అణచివేత వేధింపులు వివక్షను దాటుకుని మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ సమాజంలో తన గుర్తింపు నేటికీ స్త్రీ రెండవ తరగతి పౌరురాలు గానే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మహిళా సాధికారతపై మాట్లాడడమే తప్పా చేసింది ఏమీ లేదని వాపోయారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం స్త్రీలను మరింత వెనుకకు నెట్టే చర్యలు చేపడుతూ స్త్రీలు సాధించుకున్న చట్టాలకు సవరణలు చేస్తూ వాటిని బలహీన పరుస్తున్నది వంటింటికి పూజాగదికి పరిమితం చేసే భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నదని అన్నారు. మార్చి 8 మహిళా దినోత్సవం రోజునే బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మహిళలను అణిచివేయాలని మాట్లాడటం తగదన్నారు. ఆడవాళ్లకు హక్కులు ఇస్తే దుర్వినియోగం చేస్తారని , ఆడవాళ్ల హక్కులు అడగొద్దంటున్నారని అన్నారు. ఆడవాళ్ల మాంసాహారం తినవద్దని బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలకులు చెబుతున్నారన్నారు. మణిపూర్లో



ఇద్దరు మహిళలని నగ్నంగా ఊరేగించి హింసించిన మన ప్రధాని మోడీ నోరు విప్పలేదని, కతువాలో 8 సంవత్సరాల బాలిక ఆసిఫాను పవిత్ర దేవాలయంలో మత్తు ఇచ్చి వారం రోజులపాటు అత్యాచారం చేసిన దోషులపై కేసు నమోదు చేయడానికి ముందుకు రాలేదని, పైగా ప్రజా సంఘాలు మానవతావాదులు కేసు నమోదు చేయాలని పోరాడుతుంటే బీజేపీ ఎమ్మెల్యేలు కేసు నమోదు చేయవద్దని ర్యాలీలు తీశారని వాపోయారు. హత్రా సుఘటనలో 19 సంవత్సరాల యువతిని నలుగురు దుర్మార్గులు పొలం నుంచి లాక్కెళ్ళి అతి కిరాతకంగా అత్యా చారం చేశారని, ప్రజా సంఘాల పోరాటంతో ఆ నలుగురిని అరెస్టు చేసినా నేరం యువతీపై మోపే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేసిందని ఆరోపించారు. నాలుగు రోజుల తర్వాత మృతి చెందిన యువతి మృతదేహాన్ని ఆమె తల్లిదండ్రులకు ఇవ్వకుండా వారిని ఇంట్లో బంధించి ఈ విషయాలు బయట చెబితే చంపేస్తామని కలెక్టర్ తో చెప్పించి పోలీసులతో అర్ధరాత్రి ఆ యువతి దహన సంస్కారాలు చేయించారన్నారు. ఒకవైపు బేటి బచావో బేటి పడావో అంటూ మహిళా సాధికారతకు అడుగులు వేస్తున్నాం అంటూనే బిల్కీస్ బానో కేసులో అతి కిరాతకులైన దోషులను 11 మందిని దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజున విడుదల చేసి బిల్కీస్ భానుకి మహిళలకి రక్షణపై మాట్లాడవద్దని సందేశం ఇచ్చారని, ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుభాషిణి అలీతో పాటు అనేక సంఘాలు ప్రజాస్వామ్యవాదుల పోరాటంతో తిరిగి ఆ నిందితులను జైలుకు పంపించినట్లు వివరించారు. స్త్రీలు వంటింటికీ, పిల్లలు కనడానికి పరిమితం కావాలని చెబుతున్నారన్నారు. మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళా రిజర్వేషన్లు అమలుకు నోచుకోలేదని, మహిళల ఓట్ల కోసం 33శాతం మహిళా రిజర్వేషన్ చట్టం చేసిన ఇప్పుడు అమలు చేయలేమని చెబుతున్నారని, జనగణన నియోజకవర్గాల పునర్విభజన ఈ నిబంధనల వల్ల రాబోయే 10 సంవత్సరాల వరకు రిజర్వేషన్లు అమలు జరిగే అవకాశం లేదని, ధరల నియంత్రణ చేయలేని ప్రభుత్వం పేదరికాన్ని పెంచుతున్నదని వాపోయారు.గత పది సంవత్సరాల్లో మన దేశంలో పేదరికం పెరిగిందని, 140 దేశాలకు గాను మన దేశం స్త్రీల భద్రతలో 126వ స్థానంలో ఉన్నామంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నారు. స్త్రీలు అభివృద్ధి చెందని ఏ దేశం ముందుకు పోలేదని చరిత్ర చెబుతున్నదని, అందుకే దేశ అభివృద్ధికి సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు పునరంకితం అయ్యేందుకు ఈ మార్చి 8 స్ఫూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ , నాగ ప్రమీల , పాగుంటమ్మ , శ్రీదేవి , లక్ష్మి, కాంతమ్మ , పద్మ , శశికళ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం



వనపర్తి : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ కాలనీలో ఐద్వా జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మి , జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ 1980లో మోటూరి హృదయం ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సంఘంగా ఏర్పడి 1981 ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గా ఏర్పడి మహిళలకు రక్షణగా మహిళ హక్కుల సాధనకు నిరంతరం మహిళలపై జరుగుతున్న దాడులకు హింసకు హత్యలకు, హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలకు రక్షణగా మేము న్నామంటూ నిలుస్తున్నదని అన్నారు. ఇందుకు ఉదాహరణ బిల్ కీస్ భాను కేసులో నిందితులకు ప్రధాని బెలిపిచ్చి సన్మానాలు చేసినా కూడా విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మళ్లీ పిటిషన్ వేసి సుప్రీంకోర్టు కూడా ఆలోచించే విధంగా ఐద్వా ఆలిండియా నాయకురాలు సుభాషిని ఆలీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి దోషులను జైలుకు పంపే వరకు పోరాడిన చరిత్ర ఐద్వాకు ఉన్నదని అన్నారు. అలాగే ఢిల్లీలో జరిగిన ఘటనపై హత్రాస్ లో జరిగిన ఘటనపై కానీ ఇలా దేశ నలుమూలల ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగిన ఐద్వా వారికి అండగా ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రేణుక, కవిత, కమల ,రంజాబీ, శోభ, కాశమ్మ, సుశీల, శేషమ్మ, జ్యోతి, నాగలక్ష్మి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యబారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

- అడిషనల్ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు

మదనాపురం : ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని వనపర్తి జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో చికెన్ గున్యా, తీవ్ర జ్వరాలతో బాధపడుతున్న వారి కుటుంబాలను కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. బుధవారం గ్రామంలో హెల్త్ క్యాంపును వైద్య అధి కారులు చేపడతారని గుర్తు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారందరు క్యాంపులో పాల్గొని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్,ఎంపిఓ పుష్ప, ఎంఆర్ఐ రాజేశ్వరి,స్థానిక వైద్య అధికారులు డాక్టర్ పరిమళ, డాక్టర్ భవానీరెడ్డి,హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,పీఏసీఎస్‌వైస్ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు ప్రవీణ్ రెడ్డి,మన్యం సాగర్ పాల్గొన్నారు.



టీబీ రహిత గ్రామంగా నెలకొల్పుదాం

- నెల్విడిని సందర్శించిన జిల్లా అధికారులు

మదనాపురం : మదనాపురం మండలంలోని నెల్విడి గ్రామాన్ని వనపర్తి జిల్లా టీబీ నియంత్రణ అధికారులు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వైద్య సదుపాయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడారు. ఎవరికైనా టీబీ లక్షణాలుఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలన్నారు. అనంతరం ఆన్లైన్ నమోదు వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీబీ సెల్ అధికారి భాసిత్ ఖాన్, స్థానిక వైద్యాధికారిని డాక్టర్ భవానీ రెడ్డి,హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, అసిస్టెంట్ సురేష్ గౌడ్, ఏఎన్ఎంలు చంద్రమ్మ గ్రేస్ పాల్గొన్నారు.



బ్యాంకింగ్, ఫైనాన్స్‌లో శిక్షణ

జోగులాంబ గద్వాల : బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ద్వారా హైదరాబాద్‌లో రెండు నెలల నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా బీ.సీ అభివృద్ధి అధికారిణి బీ. సరోజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్ మెంట్ ఉంటుందని, గ్రాడ్యుయేట్ 26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ నెల 15 నుంచి 25 వ తేదీ వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి బీసీ అభ్యర్థులు అర్హులని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను ఈనెల 31న ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ww.tsbcstudy-circle.cgg.gov.in తేదీ : 15.03.2024 నుంచి 25.03.2024 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 08546-293022,9908560268 లేదా బీ. సీ స్టడీ సర్కిల్ ఆఫీస్, టీ.టీ ఎన్ బిల్డింగ్(పాత ఎల్. ఐ. సీ ఆఫీసు) మొదటి రైల్వే గేట్ దగ్గర, గద్వాల టౌన్, జోగుళాంబ గద్వాల జిల్లా ఆఫీసు వేళల్లో సంప్రదించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

జోగులాంబ గద్వాల : డీఎస్సీ (ఎస్. జి. టీ) రిక్రూట్మెంట్ ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జోగుళాంబ గద్వాల బీ.సీ స్టడీ సర్కిల్ సంచాలకులు టీ. ప్రవీణ్ మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్యర్యంలో టీ. సీ స్టడీ సర్కిల్, డీఎస్సీ (ఎస్. జి. టీ) రిక్రూట్మెంట్ -2024 ఉచిత శిక్షణను ఈ నెల 26 నుంచి బీ.సీ స్టడీ సర్కిల్ జోగుళాంబ గద్వాల జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత గలిగిన జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన బీ.సీ, ఎస్.సీ, ఎస్.టీ, ఓబీసీ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో బీ.సీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ www.tsbcstudycircle.cgg.gov.in ద్వారా ఈ నెల 14 నుంచి 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దర ఖాస్తు చేసుకొనే అభ్యర్థుల కుటుంబ వార్షికఆదాయం రూ. 5లక్షలు మించరాదని పేర్కొన్నారు. రిజర్వే షన్ ప్రకారం ఎస్.జీ.టి సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొ న్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థుల ఎస్. ఎస్.సీ, ఇంటర్, డీ.ఎడ్ టెట్ మార్కుల మెమో, లేటెస్ట్ క్యాస్ట్, లేటెస్ట్ ఇన్‌కమ్, ఆధార్ కార్డ్, ఫోటోలను ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిబంధనల ప్రకారం స్టడీ మెటీరీయల్ అందిస్తామని, ముందుగా బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన అభ్యర్థులు ఈ శిక్షణ కు అనర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్. నెం : 08546-293022, 99085 60268, లేదా టీ.టీ.ఎన్ బిల్డింగ్, పాత ఎల్. ఐ. సీ ఆఫీసు, మొదటి రైల్వే గేట్ దగ్గర, గద్వాల టౌన్, జోగుళాంబ గద్వాల జిల్లా ఆఫీసు వెళల్లో సంప్రదించాలని కోరారు.

సంపత్ యాత్రకు ఘన స్వాగతం



వనపర్తిరూరల్ : కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని పాదయాత్ర చేపట్టిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ చారకొండ వెంకటేష్ నాగర్ కర్నూల్ రాముల పాదయాత్ర మంగళవారం వనపర్తికి చేరుకుంది. వారికి ప్రజాక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా చిన్నారెడ్డి కుమారుడు ఆదిత్యారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. భగీరథ విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి కొత్త బస్టాండ్ , రాజీవ్ గాంధీ చౌక్ మీదుగా చింతల హనుమాన్ గుడికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.